నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శనివారం 4 నవంబర్ 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12
SATURDAY, NOVEMBER 4, 2023 | | PAGES


## కాంగ్రెస్ వస్తే కర్ణాటక గతే..

- కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష
- ఆశతో కాదు.. ఆశయం కోసం వచ్చేవారిని ఆదరించండి
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- ఎదురుగట్ల, చెక్కపల్లి, అచ్చనపల్లిలో ఎన్నికల ప్రచారం

.. 12లో


వేములవాడ రూరల్: ఎదురుగట్లలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

# బీడీ కార్మికులందరికీ పింఛన్

..వివరాలు 2లో



కోరుట్ల: ప్రజా ఆశీర్వాద సభకు తరలివచ్చిన అశేష జనవాహిని, అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, నమస్కరిస్తున్న కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్

- వచ్చే మార్చి నుంచే ₹3016 ఇస్తాం..
- ఆ తర్వాత ఐదు వేలకు పెంచుతాం
- దేశంలో బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం మనదే
- దుబ్బాకలో బీడీ, చేనేత కార్మికుల ఇండ్లలోనే ఉండి చదువుకున్నా
- మీ కష్టాలు కన్నీళ్లు చూసినా
- అందుకే అడుగకున్నా పథకాలు తెచ్చా
- నేతన్నల సంక్షేమంపై మరింత దృష్టి
- పుట్టిన గడ్డకు సేవచేసేందుకు వచ్చిన డాక్టర్ సంజయ్‌ని ఆశీర్వదించండి
- కోరుట్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

'బీడీ, చేనేత కార్మికుల కష్టాలు, కన్నీళ్లు తెలుసు. నేను విద్యార్థిగా ఉన్న టైంలో చేనేత, బీడీ కార్మికుల ఇంట్లో కిరాయికి ఉండి చదువుకున్న. వాళ్ల బాధలు కండ్లారా చూసిన. అందుకే ఎవరూ అడగకున్నా నాకు నేనే బీడీ కార్మికులకు పెన్షన్ ఇచ్చిన. ఇప్పుడు ప్రతి నెలా ₹2016 ఇస్తున్న. దేశంలో బీడీ కార్మికులు ఉన్న 19 రాష్ట్రాల్లో పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. అయితే వస్తున్న విజ్ఞప్తుల మేరకు ప్రావిడెంట్ ఫండ్‌తో సంబంధం లేకుండా బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇస్తం. వచ్చే మార్చి నుంచి ₹3016 అందిస్తం. ఆ తర్వాత ₹5వేలకు పెంచుతం' అని బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. శుక్రవారం కోరుట్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. నేతన్న సంక్షేమంపైనా మరింత దృష్టి పెడతామని, మరింత బడ్జెట్‌ను కేటాయించుకొని సిరిసిల్ల మాదిరి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన కల్వకుంట్ల సంజయ్‌ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

**- జగిత్యాల, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)**

## గులాబీ గూటికి నేరెళ్ల జ్యోతి

- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

.. 12లో

## రైతురాజ్యం కావాలా.. రాబందుల రాజ్యం కావాలా?

- ప్రజలరా మీరే ఆలోచించాలి
- బీఆర్‌ఎస్ సర్కారుతోనే అభివృద్ధి
- కారు గుర్తుపై ఓటు వేయాలి
- చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

.. 9లో


వెంకటాయపల్లిలో మహిళలను ఓటు అభ్యర్థిస్తున్న చొప్పదండి బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

# మేమంతా.. రామన్న వెంటే

- ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న కులసంఘాల సభ్యులు
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరిస్తూ బీఆర్‌ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- అమాత్యుడికి లక్షకు పైగా మెజార్టీ అందించాలని అభ్యర్థన

.. 12లో


తంగళ్లపల్లి మండల పార్టీ కార్యాలయ ఆవరణలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు సమక్షంలో మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపుతున్న కస్బె కట్కూర్ గ్రామ గౌడ, యాదవ సంఘం సభ్యులు

సిరిసిల్ల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దుతుగా అన్ని మండలాల్లో పార్టీ శ్రేణులు చేస్తున్న ప్రచారం జోరందుకున్నది. గడపగడపకూ వెళ్తూ బీఆర్‌ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అమాత్యుడు రామన్నకు లక్షకుపైగా మెజార్టీ అందిద్దామని ఓట్లు అభ్యర్థించారు. మేమంతా రామన్న వెంటే ఉంటామంటూ.. పలు గ్రామాల్లో కుల సంఘాల నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేసి, సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కారు గుర్తుకే ఓటేసి రామన్నను మరోసారి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

**- సిరిసిల్ల, నవంబర్ 3**